# పెన్ పవర్

10 YEAR ANNIVERSARY 2014 - 2024

తెలంగాణ రౌండప్

మంగళవారం | 28 జనవరి 2025 | పేజీలు 8





- దుండిగల్ గండిమైసమ్మ మండలంలో విచ్చలవిడిగా ఇటుక బట్టీలు..! అధికారుల హస్తం లేదంటారా..?
- పర్యావరణాన్ని కాటేస్తున్న ఇటుక బట్టీలు.. కోట్ల సంపాదనతో వ్యాపారస్తులు..
- అధికారుల కళ్ళముందే అసైన్డ్ భూముల్లో యధేచ్చగా ఇటుక బట్టీల నిర్వహణ..
- చెరువుల్లో నీటిని.. భూగర్భ జలాలను.. కలుషితం చేస్తున్న బట్టీల వ్యాపారులు..
- కానరాని కాలుష్య నియంత్రణ మండలి యంత్రాంగం, ప్రజలను ప్రమాదంలో పెడుతున్న రెవెన్యూ..
- మైనింగ్ అధికారుల పర్యవేక్షణ లేదు.. ఇరిగేషన్ పర్యవేక్షణ లేదు.. అంతా ముడుపులమయం..?
- ప్రభుత్వ భూముల్లోనూ ఇటుక బట్టీలతో కోట్ల సంపాదన.. తిలాపాపం తలాపిడికెడు..
- సంబంధిత శాఖల సమన్వయంతో సహకారం.. భూమిలో భూసారం బూడిద..
- కమర్షియల్ వ్యాపారానికి.. డొమెస్టిక్ మీటర్లు..! విద్యుత్ వాడకం అన్ లిమిటెడ్..!



ఎపిసోడ్-1

## చెరువుల్లో-ప్రభుత్వ భూముల్లో..!

# ఇటుక బట్టీలే..!

### పరిసర గ్రామాలకు ఇటుక బట్టీల పొగ ఎఫెక్ట్.. ఊపిరితిత్తుల క్యాన్సర్‌కి అవకాశం..!

ప్రభుత్వ అసైన్‌మెంట్ భూములు, చెరువులే లక్ష్యంగా ఇటుక బట్టీల నిర్వహణతో ప్రజలకు కాలుష్యాన్ని ప్రసాధిస్తున్నారు.. ముఖ్యంగా రెవెన్యూ, లేబర్, ఇరిగేషన్, మైనింగ్, విద్యుత్ అధికారుల సమన్వయ సహకారంతో ఇటుక బట్టీల వ్యాపారం “మూడు పూవులు- ఆరుకాయలు” అన్న చందంగా సాగిపోతుంది.. మున్సిపాలిటీలో విలీనమైన చుట్టూ గ్రామాల నడుమ ఇటుక బట్టీల నిర్వహణ.. మరోవైపు పేదలకు వ్యవసాయ నిమిత్తం ప్రభుత్వం కేటాయించిన అసైన్డ్ భూముల్లో రైతులు వ్యవసాయం చేసుకోవాల్సి ఉండగా..! సంబంధిత భూములను ఇటు-కబట్టీ- వ్యాపారులకు లీజుకు ఇచ్చినా అధికారులు పట్టించుకోవడం లేదని ఆరోపణలు వస్తున్నాయి.. దుండిగల్-గాగిల్లాపూర్ మధ్యన ఉన్న చెరువులోనే ఇటుక బట్టీలు పెట్టి చెరువు నీటిని, భూగర్భ జలాలను కలుషితం చేస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు.. ప్రతి ఏడాది జనవరి ఫిబ్రవరి నెలలో కుంభమేళాను తలపించేలా(బహిరంగంగానే) డబ్బు పంపిణీ కార్యక్రమం ఉంటుందని సమాచారం.. అధికారుల ఇదంతా అధికారుల దృష్టికి లేకపోవడం బాధాకరం..

మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, జనవరి 27:



-2లో

## 4 వారాల్లో ప్రాబ్లమ్ సాల్వ్ కావాలి.. లేదంటే నేనే రంగంలోకి దిగుతా

హైదరాబాద్ పెన్ పవర్: ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను నాలుగు వారాల్లో పరిష్కరించాలని, లేదంటే తానే స్వయంగా రంగంలోకి దిగి విచారిస్తానని హైడ్రా కమిషనర్ రంగనాథ్ అన్నారు. సోమవారం (జనవరి 27) హైదరాబాద్ బుద్ధ భవన్లో హైడ్రా ప్రజావాణి కార్యక్రమం జరిగింది. కమిషనర్ రంగనాథ్ స్వయంగా ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించారు. మొత్తం 78 ఫిర్యాదులు వచ్చినట్లు అధికారులు వెల్లడించారు. చెరువులు, నాలాలు, రహదారులు, పార్కుల కబ్జాలకు సంబంధించి ఎక్కువగా

-8లో




## తొలి విడతలో మండలానికి ఓ గ్రామంలో రైతు భరోసా

- రైతు భరోసా నగదు జమ కొనసాగుతోందన్న మంత్రి
- 4,41,911 మంది రైతుల ఖాతాల్లో రైతు భరోసా డబ్బులు జమ చేసినట్లు వెల్లడి
- రూ.530 కోట్లు జమ చేశామన్న మంత్రి

-8లో



# చెరువుల్లో-ప్రభుత్వ భూముల్లో..! ఇటుక బట్టీలే..!





## ఇటుక బట్టీ నిర్వాహకుతో.. ఒప్పంద ఒడంబడికలు..?

అసైన్డ్ ల్యాండ్ యాక్ట్ 1977 (పీఓటీ–) ప్రకారం ప్రభుత్వ అసైన్డ్ భూముల్లో కేవలం వ్యవసాయం మాత్రమే చేసుకుని జీవనం సాగించాలి, క్రయ, విక్రయాల తోపాటు, వ్యాపార కార్యక్రమాలు నిర్వహించరాదని చట్టం చెబుతున్నప్పటికీ, రెవెన్యూ అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారు..మరోవైపు రెవెన్యూ అధికారులు రెజ్యూమ్ చేసుకన్న భూముల్లో ఇటుకబట్టీల వ్యాపారం సాఫీగా సాగుతుంది.. ఈ ఇటుక బట్టీల వ్యవహారం సంబంధిత ఇతర శాఖలకు తెలియదంటే నమ్ముతారా..? రెవెన్యూ రెజ్యూమ్ చేసుకుని ఏళ్ళు గడిచినా సంబంధిత భూములను స్వాధీన పరుచుకోలేక పోవడానికి కారణం, అదనపు ఆదాయానికి గండి పడుతుందని సర్వత్రా ఆరోపణలు వస్తున్నాయి..

**ప్రభుత్వ భూమిలో జరుగుతున్న అక్రమ ఇటుక దందాపై తక్షణమే చర్యలు చేపట్టాలని..! రెవెన్యూ సంబంధిత భూమిని రెస్యూమ్ చేసుకున్నామని చెబుతున్నప్పటికీ..! చిత్తశుద్ధి కనబడటం లేదు.. ఫలితంగా రెజ్యూమ్ చేసుకున్న ప్రభుత్వ భూమిలో ఇటుక తయారీ వ్యాపారం, మరికొన్ని ఇతరత్రా కార్యకలాపాలు కొనసాగటం పలు అనుమానాలకు తావిస్తోంది.. రైతుల పేరుతో ఇటుకబట్టీల తయారీకి వాడుతున్న విద్యుత్ అక్రమమే అని తెలిసినా చర్యలు శూన్యం.. ఆయా శాఖల అధికారుల వైఫల్యంతో చర్యలు చేపట్టడం లేదని, అక్రమ ఇటుక బట్టీలపై జిల్లా కలెక్టర్ స్పందించాలని కోరుతున్నారు.. పట్టా భూముల్లోనూ ఇటుక బట్టీలతో భూసారం కోల్పోయి వ్యవసాయేతర భూములుగా మారితే.. వ్యవసాయాధారిత గ్రామాలు సైతం వలస వెళ్లాల్సిందే నని అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు..**



- మొదటి పేజీ తరువాయి

దుండిగల్ గండిమైసమ్మ మండలంలో అక్రమ ఇటుక బట్టీలే అధికంగా ఉన్నాయి.. ప్రభుత్వ సర్వే నెంబర్ లలో, చెరువుల్లో ఇటుక బట్టీలు పెట్టి చెరువులను, భూగర్భ జలాలు కలుషితం చేస్తున్నారు.. ఇతర రాష్ట్రాల కూలీలతో ఇటుక బట్టీల నిర్వాహకులు వెట్టిచాకిరి చేయిస్తున్నారని ఒకరు..! అధికారులకి చూపించే లెక్కలకి, కూలీలకు చెల్లించే వేతనానికి సంబంధం ఉండదని మరొకరు..!

సుమారు 9 నెలలు పనికోసం మధ్యవర్తిత్వంతో కూలీలను తీసుకొచ్చే క్రమంలో వారివెంట పుట్టిన పిల్లలు మొదలుకొని 10 ఏళ్ళ వయసుగల పిల్లలతో సహా ఇటుక బట్టీల వద్దే కాపురం పెట్టి దుర్భర జీవితాలను అలవాటు చేస్తున్నారు.. నిర్వాహకులు సరైన వసతులు కల్పించకుండా మొక్కుబడిగా ఓ పాఠశాల ఏర్పాటుతో(అధికారులకి చూపించేందుకు) ఒక టీచర్ కూడా ఉంటాడు.. కూలీలకు ఇరుకైన చిన్న చిన్న కుటీరాలు నిర్మించి, బానిసలుగా చూస్తున్నారని విమర్శలు లేకపోలేదు.. వలస కూలీలతో పని చేయిస్తూ, కొందరు అవినీతి అధికారుల సహకారంతో కూలీల పిల్లలతోనూ ఇటుక బట్టీల వద్ద పనులు చేయిస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి..

పనిలో నిమగ్నమై ఉన్నప్పుడు కూలీల చంటి పిల్లలు ఒక్కోసారి ఇటుక బట్టీలవద్ద ఆటలాడుతూ మండుతున్న బట్టీలవైపుగా వెళ్ళితే పరిస్థితి ఏంటి..? ఒరిస్సా కూలీలే అధికంగా ఉండటం.. పిల్లల బాల్యాన్ని ఇటుక బట్టీలకే పరిమితం చేస్తే వారి భవిష్యత్తు ఏంటి..? పాఠశాల ఏర్పాటు అధికారులకి చూపించుకునేందుకే కానీ..! నాణ్యమైన చదువును చెప్పించగలరా.. నిజాయితీ గల అధికారులు ఉంటే ఒక్కసారి ఆకస్మిక తనిఖీలు చేపడితే బండారం బయటపడుతుంది..

## అత్యధికంగా విద్యుత్ వాడకంపై ఆరోపణలు..

ఇటుక బట్టీల వ్యాపారులు డొమెస్టిక్ మీటర్లు తీసుకుని ఇష్టానుసారంగా అధిక విద్యుత్‌ను వినియోగిస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి.. విద్యుత్ శాఖ ఉన్నతాధికారులు ఇటుక బట్టీలపై దృష్టి సారించాలని స్థానికులు కోరుతున్నారు.. మరికొందరు ఇటుక బట్టీల వ్యాపారులు లీజుకు తీసుకున్న వ్యవసాయ భూములకి ఉచిత కరెంటును కూడా వినియోగిస్తున్నారని సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి..

## దుండిగల్ రెవెన్యూ వైఫల్యం.. పర్యవేక్షణ లేమితో సహకారం..?

దుండిగల్ సర్వే నెంబర్ 453, 454 ప్రభుత్వ భూమిలో అక్కడక్కడా కబ్జాలకు గురికాగా..! మరికొంత ఇటుక బట్టీలకు లీజుకు ఇచ్చినట్లు ఆరోపిస్తున్నారు.. సుమారు రెండు దశాబ్దాల పాటు ఇటుక బట్టిల నిర్వహించి భూమిలో భూసారం తగ్గింది.. మరోవైపు ఇటుక బట్టీల నుండి వెలువడే పొగతో పరిసర గ్రామాల ప్రజలు అనారోగ్యం బారిన పడుతున్నారని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.. దుండిగల్ ప్రాంతంలో ఒరిస్సా కూలీల కు స్నాన ఘట్టాలుగా చెరువులు, కుంటలు ఉన్నచోట ఇటుక బట్టీ వ్యాపారులు లీజుకు తీసుకుంటున్నారు.. చెరువు ఎఫ్‌టిఎల్ బఫర్ జోన్‌లోనే ఇటుకల తయారీకి ఉపయోగిస్తున్నారు.. గత సంవత్సరం భారీ వర్షాలతో ఓ వ్యాపారికి చెందిన ఇటుకలు మొత్తం అదే చెరువులో మునిగి పోయినట్లు సమాచారం..






- బౌరంపేట్ సర్వే నెంబర్ 166/23లో ఎకరం ప్రభుత్వ భూమి ఆక్రమణతో ఎమ్మెల్సీ గెస్ట్‌హౌస్..
- ఎమ్మెల్సీ నిబంధనలకు విరుద్ధంగా ఎక్స్‌సర్వీస్ మెన్‌కి కేటాయించిన సర్వే నెంబర్ 166/23లో..
- 03-05 ఎకరాల భూమిని జీవో నెం.307 ప్రకారం రెవెన్యూ ఎన్‌ఓసి లేకుండా క్రయవిక్రయాలు నిషేధం..
- బీఆర్‌ఎస్ ప్రభుత్వంలో ఎమ్మెల్సీ అధికార దుర్వినియోగం తండ్రి, పిఏ పేరుమీద రిజిస్ట్రేషన్..
- మరో ఎకరం ప్రభుత్వ భూమిని ఆక్రమించి కాంపౌండ్ వాల్ నిర్మాణంపై ఆకుల సతీష్ ఫిర్యాదు..
- నిజాంపేట్ కార్పొరేషన్ సర్వే నెం.149 ప్రగతి నగర్‌లో కేజిఆర్ కన్వెన్షన్‌లో ఇరిగేషన్ నాలాల ఆక్రమణ..
- సర్వేకి 9 నెలలుగా అధికారుల జాప్యం.. సర్వే చేసి చర్యలు తీసుకోవాలని అడిషనల్ కలెక్టర్‌కి ఫిర్యాదు.


మేడ్చల్ కలెక్టరేట్ ప్రజావాణిలో అడిషనల్ కలెక్టర్‌కి సతీష్ ఫిర్యాదు..

# ప్రజా ఆస్తుల ఆక్రమణపై... చర్యలు తీసుకోండి

## మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ ప్రజావాణిలో అకుల సతీష్ ఫిర్యాదు..


ఎమ్మెల్సీ గెస్ట్‌హౌస్ ఆక్రమణలో ఎకరం ప్రభుత్వ భూమి..


GOVERNMENT OF TELANGANA
IRRIGATION &CAD DEPARTMENT

From
P.Srinivas, M.E ,
Dy. Executive Engineer,
Irrigation Sub Division No.3
Medchal

To,
The Tahsildar,
Bachupally,
Medchal - Malkajgiri District

Letter. No. DEE/ ISD No.3 Medchal/ 2024/ 240 Date:16/.03.2024

Sub: I&CADD- Medchal-Malkajgiri District-Prajavani Grievance filed by Sri A.Satish regarding NALA in KGR Convention hall situated at Sy.No.149 Bachupally Village & Mandal- Conducting the Joint inspection- Reg

Ref: Prajavani petition filed by Sri A. Satish Dt: 26.02.2024

--------- o --------

It is to inform that the prajavani application filed by Sri A.Satish regarding NALA in KGR Convention hall situated at Sy.No.149 Bachupally Village & Mandal, Medchal-Malkajgiri District was received in this office from the District Collector, Medchal-Malkajgiri District.In this connection, the undersigned along with concerned section officer has inspected the site on 02.03.2024.

In this regard, it is instructed by the higher officials to inspect the site along with Revenue Officials of Bachupally Mandal to submit a detailed report along with location sketch map and Superimposed Village Map showing the distance if any water body/Nala to applicant's site etc., duly signed by the Tahsildar, Surveyor and Irrigation Engineers.

Therefore, the Tahsildar,Bachupally is requested to make it convenient to conduct a joint inspection of above site and also requested to inform the date for conducting of joint inspection for attending the same at the earliest.

Yours faithfully,

Dy. Executive Engineer, I&CADD,
Irrigation Sub Division No.3 Medch

Office of the Tahsildar, Bachupally Mandal, 18/03/24


కుత్బుల్లాపూర్ అసెంబ్లీ పరిధిలో సర్వేనెంబర్ 166/23 బౌరంపేట్ ఎమ్మెల్సీ గెస్ట్‌హౌస్‌లో..! ఎకరం ప్రభుత్వ భూమిని ఆక్రమించి..! అక్రమ నిర్మాణం చేపట్టిన బీఆర్‌ఎస్ నేతపై..! తక్షణమే చర్యలు చేపట్టాలని ఆకుల సతీష్ సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు.. అదేవిధంగా నిజాంపేట్ కార్పొరేషన్ పరిధిలోని సర్వే నెంబర్ 149 ప్రగతి నగర్‌లో మాజీ మేయర్ భర్తకు చెందిన "కేజీఆర్ కన్వెన్షన్ సెంటర్‌లో"..! రోడ్లుతో పాట, రెండు ఇరిగేషన్ నాలాలు ఆక్రమించి, అక్రమ నిర్మాణంపై జాయింట్ సర్వే చేసి చర్యలు తీసుకోవాలని అడిషనల్ కలెక్టర్ విజయేందర్ రెడ్డి, డిస్టిక్ రెవెన్యూ అధికారులకి ప్రజావాణిలో పూర్తి ఆధారాలతో సతీష్ ఫిర్యాదు చేశారు..


**మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, జనవరి 27:**

దుండిగల్ గండిమైసమ్మ మండలం బౌరంపేట్ ప్రభుత్వ సర్వే నెంబర్ కబ్జా..! నిజాంపేట్ కార్పొరేషన్ పరిధిలోని ఫంక్షన్ హాల్ నిర్మాణంలో ఇరిగేషన్ నాలాల కబ్జా, రోడ్డు ఎఫెక్ట్‌లో ఫంక్షన్ హాల్ ఉందని ఆధారాలతో ఫిర్యాదు చేసిన సందర్భంగా ఆకుల సతీష్ మాట్లాడుతూ.. గత బీఆర్‌ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ఎమ్మెల్సీ నిబంధనలకు విరుద్ధంగా అధికారం ఉందన్న అహంతో వ్యవహరించారని సతీష్ ఆరోపించారు..! ఎక్స్ సర్వీస్‌మెన్‌కి కేటాయించిన సర్వే నెంబర్ 166/23లో 03-05 ఎకరాల భూమిని జీవో నెంబర్ 307 ప్రకారం రెవెన్యూ ఎన్‌ఓసి లేకుండా ప్రభుత్వం కేటాయించిన భూమిలో అమ్మకాలు కొనుగోళ్ళు నిషేధం అయినప్పటికి..! గత బీఆర్‌ఎస్ ప్రభుత్వంలో  కీలక నేతగా గుర్తింపు పొందిన ఎమ్మెల్సీ కాబట్టి..! తన తండ్రిపై కొంత,తన పిఏ పేరు మీద కొంత అక్రమ రిజిస్ట్రేషన్‌లు చేసినట్లు సతీష్ ఆరోపించారు.. అంతటితో ఆగకుండా, పక్కనే ఉన్న మరో ఎకరం ప్రభుత్వ భూమి ఆక్రమించుకొని అక్రమంగా ప్రహరీగోడ నిర్మాణం చేపట్టినా సంబంధిత అధికారులు బెల్లకొట్టిన రాయిలా పడిఉన్నారని విమర్శించారు.. ప్రభుత్వ భూములో గెస్ట్‌హౌస్ నిర్మించుకొని దర్జాగా వాడుకుంటున్నాడని, వెంటనే చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ భూమిని కాపాడాలని  డిమాండ్ చేశారు.. ప్రభుత్వ భూమి ఆక్రమించిన సదరు బీఆర్‌ఎస్ ఎమ్మెల్సీపై కేసు నమోదు చేయాలని పలుమార్లు ఫిర్యాదు చేసినప్పటికీ..! రెవెన్యూ, మున్సిపల్ అధికారుల చర్యలు శూన్యమని అన్నారు.. ఇప్పటికైనా ఎమ్మెల్సీ గెస్ట్ హౌస్ సర్వే చేసి ప్రభుత్వ భూమిని గుర్తించి ప్రభుత్వ భూమిలో అక్రమ నిర్మాణాన్ని కూల్చివేయాలని ఫిర్యాదు చేశారు..




ప్రగతి నగర్‌లోని కేజీఆర్ కన్వెన్షన్‌లో నాలాల ఆక్రమణ..



## కేజిఆర్ కన్వెన్షన్‌లో.. ఇరిగేషన్ నాలాలు..

నిజాంపేట్ కార్పొరేషన్ సర్వే నెంబర్ 149 ప్రగతి నగర్‌లో మాజీ మేయర్ భర్త కొలను గోపాల్ రెడ్డి 17 వేల స్క్వేర్ మీటర్ల స్థలంలో..! మేయర్ పదవిని అడ్డు పెట్టుకొని, నిబంధనలకు విరుద్ధంగా మాన్యువల్ అనుమతులు పొందాడని ఆకుల సతీష్ ఆరోపించారు.. వక్రమార్గంలో అనుమతులు తీసుకుని, ప్రధాన రోడ్డును,రెండు ఇరిగేషన్ నాలాలు కబ్జాచేసి ఫంక్షన్ హాల్ నిర్మించాడని ఆరోపించారు..  నిర్మాణంపై గతంలోనే పలుమార్లు ఫిర్యాదు చేసినా..! అప్పట్లో స్థానిక మున్సిపల్ కార్పొరేషన్, హెచ్‌ఎండిఏ రెవెన్యూ అధికారులు సహకరించడంపై తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.. గత సంవత్సరం ఫిర్యాదు మేరకు ఇరిగేషన్ అధికారులు కేజేఆర్ కన్వెన్షన్‌లో క్షేత్రస్థాయిలో పర్యటించి ఇరిగేషన్ రెండు నాలాల ఆక్రమణపై ప్రాథమికంగా గుర్తించి..! రెవెన్యూ అధికారులను జాయింట్ సర్వే చేయడానికి సమయం ఇవ్వాలని లెటర్ రాసినప్పటికీ..! 9 నెలలుగా బాచుపల్లి ఎమ్మార్వో జాయింట్ సర్వే చేయకపోవడంపై అడిషనల్ కలెక్టర్‌కి ఫిర్యాదు చేశారు.. గత బీఆర్‌ఎస్ ప్రభుత్వంలో ప్రజాప్రతినిధులుగా ఉంటూ ప్రజాస్తులు దోపిడీ చేసిన వీరిపై..! కనీసం కాంగ్రెస్ ప్రభుత్వం అయినా పూర్తిస్థాయిలో విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని ఆకుల సతీష్ డిమాండ్ చేశారు..ఈ కార్యక్రమంలో అరుణ్ రావు, పాండు, ముఖేష్, కుమార్ గౌడ్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.



అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి చాంబర్‌లో సమీక్షా సమావేశం..

- ఫిబ్రవరి 3వ తేదీ నుంచి 22 వరకు ప్రాక్టికల్స్, మార్చి 5 నుండి వార్షిక పరీక్షల నిర్వహణ..
- రాష్ట్ర వ్యాప్తంగా ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం వార్షిక పరీక్షలపై విస్తృత స్థాయి సమీక్ష.
- పరీక్ష కేంద్రాలకు సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించాలి అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి.
- విద్యార్థులకు ఇబ్బందులు తలెత్తకుండా సకల సౌకర్యాలు కల్పించాలి..

# ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షల్లో.. వసతులు సమకూర్చాలి..

## మేడ్చల్ జిల్లా అడిషనల్ కలెక్టర్ విజయేందర్ రెడ్డి జిల్లా అధికారులతో సమీక్ష..

**మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, జనవరి 27:** రాష్ట్ర వ్యాప్తంగా ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం వార్షిక పరీక్షలకు జిల్లా వ్యాప్తంగా అన్ని రకాల వసతులు సమకూర్చి విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా చూడాలని ఈ విషయంలో ఇప్పటి నుంచే పరీక్ష కేంద్రాలకు సంబంధించి అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించాలని మేడ్చల్ %-% మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి అన్నారు. మార్చి 5వ తేదీ నుంచి మార్చి 25వ తేదీ వరకు పరీక్షలు జరగనున్న నేపథ్యంలో ఇంటర్మీడియట్ పరీక్షలకు సంబంధించి జిల్లా సంబంధిత శాఖల అధికారులు, సిబ్బందితో ముందస్తు ఏర్పాట్లపై ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు.. సోమవారం అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి తన ఛాంబర్‌లో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు థియరీ, ఎథిక్స్, ఎన్విరాన్మెంటల్ ప్రాక్టికల్ పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ ఆధ్వర్యంలో ఈ పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు. మార్చి 5వ తేదీ నుంచి ప్రారంభమయ్యే ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు నిర్వహిస్తారని తెలిపారు.. అదేవిధంగా ప్రాక్టికల్స్ ఫిబ్రవరి 3వ తేదీ నుంచి 22వ తేదీ వరకు రెండు సెషన్‌లలో నిర్వహిస్తారు.. దీనికి గాను జిల్లా వ్యాప్తంగా జనరల్, ప్రాక్టికల్స్, ఒకేషనల్ కోర్సులకు పరీక్షలు ఉంటాయని అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి వివరించారు. ఇంటర్మీడియట్ పరీక్షలకు గాను జిల్లాలో ప్రథమ సంవత్సరంలో జనరల్ విభాగానికి సంబంధించి 62,829 మంది విద్యార్థులు, ఒకేషనల్ కోర్సులో 1,278 మంది.. మొత్తం 64,107 మంది పరీక్షలు రాస్తారని.. అలాగే ద్వితీయ సంవత్సరంలో జనరల్‌లో 61,286 మంది విద్యార్థులు, ఒకేషనల్ కోర్సులో 1,030 మొత్తం 62,316 మంది పరీక్షలకు హాజరవుతారని తెలిపారు.. జిల్లాలో ఇంటర్మీడియట్ పరీక్షల్లో జనరల్ విభాగానికి సంబంధించి మొత్తం 1,24,115 మంది విద్యార్థులు.. ఒకేషనల్ కోర్సులో మొత్తం 2,308 మంది మొత్తంగా 1,26,423 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నట్లు జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి సమావేశంలో స్పష్టం చేశారు..

### జిల్లా వ్యాప్తంగా 150 పరీక్షా కేంద్రాలు..

ఇంటర్మీడియట్ పరీక్షలకు గాను జిల్లా వ్యాప్తంగా 150 పరీక్ష కేంద్రాలు ఉన్నాయని అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి పేర్కొన్నారు.. పరీక్షలు నిర్వహించే సమయంలో విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగకుండా ఏర్పాట్లు చేయాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు.. పరీక్ష కేంద్రాల వద్ద మెడికల్ క్యాంపులు, ఫస్ట్ ఎయిడ్ బాక్స్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని, అవసరమైన పోలీసు బందోబస్త్ ఏర్పాటు చేయాలని పోలీస్ శాఖను, పరీక్షా కేంద్రాల నుండి జవాబు పత్రాలను పగడ్బందీగా తీసుకువెళ్లేందుకు పోస్టల్ శాఖ సహకరించాలని సూచించారు.. వివిధ ప్రాంతాల నుండి వచ్చే విద్యార్థులు సమయానికి పరీక్ష కేంద్రాలకు చేరుకునేలా బస్సులను ఏర్పాటు చేయాలని ఆర్టీసీ అధికారులను అదనపు కలెక్టర్ ఆదేశించారు. దీనికి సంబంధించి అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాల్సిందిగా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి హరిప్రియ, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి ఎం.కిషన్, కళాశాలల ప్రినిసిపల్స్, సంబంధిత శాఖ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు



# జనవరి 30న గాంధీ విగ్రహానికి వినతిపత్రాలు

**హైదరాబాద్ పెన్ పవర్:** జనవరి 30వ తేదీన గాంధీ విగ్రహానికి వినతిపత్రాలు ఇచ్చే కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. హైదరాబాద్ లోని బీఆర్ఎస్ కార్యాలయంలో సోమవారం బీఆర్ఎస్ పార్టీ విద్యార్థి విభాగం క్యాలెండర్ ను కేటీఆర్ ఆవిష్కరించారు. ఈ సంధర్భంగా కేటీఆర్ పలు కీలక కామెంట్స్ చేశారు.కేటీఆర్ మాట్లాడుతూ.. తెలంగాణ ఉద్యమం సమయంలో బీఆర్ఎస్ పార్టీ విద్యార్థి విభాగం కీలకపాత్ర పోషించిందని, నాడు వారి పోరాట పటిమ అందరికీ స్ఫూర్తి అన్నారు. అలాగే సమాజానికి మంచి చేయడంలో విద్యార్థి విభాగం ఎప్పుడూ ముందుండాలని, ప్రజల పక్షాన పోరాటం చేయాలన్నారు. బీఆర్ఎస్ హయాంలో ఎన్నో ఉద్యోగ నోటిఫికేషన్స్ ఇచ్చామని, రాష్ట్రాన్ని అభివృద్ధి పరిచామన్నారు. మాజీ సీఎం కేసీఆర్ హయాంలో రాష్ట్రం ప్రగతిపథంలో నడిచిందని, నేడు కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో అంతా తిరోగతి వైపు పయనిస్తుందన్నారు. 5 మెడికల్ కాలేజీలు ఉంటే, తమ హయాంలో 33 కాలేజీలు చేశామన్నారు.ఇక కాంగ్రెస్ ప్రభుత్వంపై కేటీఆర్ విమర్శలు గుప్పించారు. మనం చేసిన అభివృద్ధిని కాంగ్రెస్ చేసినట్లుగా ప్రచారం చేసుకుంటోందని, 100 రోజుల్లో 6 గ్యారంటీలు అంటూ సీఎం రేవంత్ రెడ్డి ప్రజలను మోసం చేశారన్నారు. రేషన్ కార్డులు ఇవ్వడం చారిత్రాత్మక నిర్ణయమా అంటూ ప్రశ్నించిన కేటీఆర్, గతంలో మీసేవ ద్వార దరఖాస్తు చేసుకున్న అందరికీ నూతన రేషన్ కార్డులు అందించమన్నారు. జనవరి 30న మహా త్మా గాంధీ విగ్రహానికి వినతిపత్రాలు అందజేస్తా మని, ఇప్పటికైనా తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కేటీఆర్ డిమాండ్ చేశారు.

# ఫేస్ బుక్ లో పోస్టులు పెట్టి రైల్వే పట్టాలపై శవమై తేలిన యువకుడు.. అనంతపురంలో విషాదం

- వైసీపీ హయాంలో అక్రమ కేసులు పెట్టి వేధించారని కుటుంబ సభ్యుల ఆరోపణ
- తన కొడుకును తోపుదుర్తి సోదరుడు రాజశేఖర్ రెడ్డి బెదిరించారన్న తండ్రి
- శనివారం రాత్రి స్నేహితుడితో కలిసి బయటకు వెళ్లిన కొడుకు తిరిగిరాలేదని ఆవేదన

**హైదరాబాద్ పెన్ పవర్:**గత ప్రభుత్వ హయాంలో తనపై తప్పుడు కేసులు పెట్టి వేధించారని పేర్కొంటూ, ఫేసుబుక్ లో పోస్టులు పెట్టిన యువకుడు తాజాగా రైల్వే పట్టాలపై శవమై తేలాడు. స్నేహితుడితో కలిసి బయటకు వెళ్లిన కొడుకు చనిపోయాడని తెలియడంతో తల్లిదండ్రులు కన్నీటిపర్యంతమ య్యారు. అనంతపురం జిల్లా రాప్తాడు నియోజక వర్గం తోపుదుర్తి గ్రామంలో చోటుచేసుకుందీ ఘోరం. బాధిత కుటుంబం తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన టి.మహేశ్వరరెడ్డి (24) తన స్నేహితుడు మురళితో కలిసి ఈ నెల 25న సాయంత్రం

సోములదొడ్డి గ్రామానికి వెళ్లాడు. గ్రామంలో తనకు కాస్త పని ఉందని, తాను ఫోన్ చేసినపుడు రమ్మని మురళిని పంపించాడు. దీంతో మురళి అనంతపురం వెళ్లాడు. రాత్రి 10:30 ప్రాంతంలో మహేశ్వర్ రెడ్డి నుంచి మెసేజ్ రావడంతో మురళి సోములదొడ్డికి వెళ్లాడు. అయితే, మహేశ్వర్ రెడ్డి అక్కడ ఎక్కడా కనిపించలేదు. ఫోన్ చేస్తే స్విచాఫ్ రావడంతో మహేశ్వరరెడ్డి కుటుంబ సభ్యులు, బంధువులకు మురళి ఫోన్ చేసి చెప్పాడు. అందరూ అక్కడికి చేరుకుని వెతికినా ఉపయోగం లేకుండా పోయింది. ఆదివారం ఉదయం సోములదొడ్డి, నాగిరెడ్డి గ్రామాల మధ్య రైల్వే పట్టాల పక్కన మహేశ్వర్ రెడ్డి మృతదేహం కనిపించింది. రైల్వే పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

**మాజీ ఎమ్మెల్యే వేధింపులే కారణం.. మృతుడి తండ్రి**

వైసీపీ ప్రభుత్వ హయాంలో రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాశ్ రెడ్డి, ఆయన సోదరుడు రాజశేఖర్ రెడ్డి తన కొడుకును వేధించారని, తప్పుడు కేసులతో

జైలుకు పంపారని మహేశ్వర్ రెడ్డి తండ్రి మల్లి రెడ్డి మండిపడ్డారు. తెలుగుదేశం పార్టీకి మద్దతివ్వడమే తమ నేరమని, తమపై కక్ష సాధింపులకు దిగారని ఆవేదన వ్యక్తం చేశారు. 2019లో టీడీపీకి సహకరించామని తమ కుటుంబంపై కోపం పెంచుకున్నారని ఆరోపించారు. మహేశ్వర్ రెడ్డి ఈ నెల 1న పరిటాల శ్రీరామ్ ను కలిసి ఫేస్ బుక్ లో ఫొటో పెట్టాడని, అది చూసి తోపుదుర్తి రాజశేఖర్ రెడ్డి తన కొడుకును బెదిరించాడని చెప్పారు.

# డబ్బులు ఎక్కువ అడిగిందనే హత్య: మేడ్చల్ మహిళ హత్య కేసు ఛేదించిన పోలీసులు



**హైదరాబాద్ పెన్ పవర్:**మేడ్చల్ జిల్లా మునీరాబాద్‌లో దారుణ హత్యకు గురైన మహిళ హత్య కేసును పోలీసులు ఛేదించారు. ఈ కేసుకు సంబంధించిన వివరాలను మేడ్చల్ డీసీపీ కోటి రెడ్డి సోమవారం (జనవరి 27) మీడియాకు వెల్లడించారు. మునీరాబాద్ దగ్గర కల్వర్టులో గుర్తు తెలియని మహిళ మృతి చెందినట్లు 2025, జనవరి 24న పోలీసులకు సమాచారం అందింది. ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు మహిళ ముఖం గుర్తు పట్టలేనంతంగా ఛిద్రం కావడంతో - మృతురాలు కట్టుకున్న చీర, ఆభరణాలు, గాజులు తదితర ఆధారాలతో దర్యాప్తు మొదలుపెట్టారు. మహిళా చేతిపై ఉన్న పచ్చ బొట్టు పేర్ల ఆధారంగా మృతురాలిని నిజామాబాద్ జిల్లా బోధన్‌కు చెందిన శివానంద(45)గా గుర్తించారు. -శివానందకు భర్త, ముగ్గురు పిల్లలు ఉన్నారు. ఇంట్లో గొడవల కారణంగా - హైదరాబాద్ వచ్చి కొంపల్లిలోని కుషాయిగూడలో నివాసం ఉంటుంది. ఈ క్రమంలో మేడ్చల్ బస్టాండ్ వద్ద షేక్ ఇమామ్ అనే వ్యక్తితో మహిళకు పరిచయం ఏర్పడింది. ఇద్దరు ఏకాంతంగా గడిపేందుకు మునీరాబాద్‌లోని నిర్మానుష్య ప్రదేశానికి వెళ్లగా ఇద్దరి మధ్య అక్కడ డబ్బుల విషయంలో గొడవ జరిగింది.

మృతురాలు డబ్బులు ఎక్కువ డిమాండ్ చేయడంతో గొంతు పిసికి, బండరాయితో హత్యచేసి పెట్రోల్ పోసి తగలబెట్టినట్లు ఇమామ్ విచారణలో ఒప్పుకున్నాడని తెలిపారు. నిందితుడు షేక్ ఇమామ్ కరీంనగర్ జిల్లా కమలాపూర్ చెందిన వ్యక్తి అని.. అతడు స్టోన్ కట్టర్ గా పని చేస్తున్నాడని వెల్లడించారు. ఘటన స్థలంలోని సీసీ కెమెరాలను పరిశీలించి.. 2025, జనవరి 27న నిందితుడిని అదుపులోకి తీసుకున్నామని తెలిపారు. - నిందితుడు గతంలో ఏమైనా నేరాలకు పాల్పడ్డాడా అన్న కోణంలో దర్యాప్తు చేస్తున్నామన్నారు. షేక్ ఇమామ్‌పై హత్యా, అత్యాచారం సెక్షన్ల కింద కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

## కుంభమేళాలో పుణ్యస్నానమాచరించిన కేంద్ర మంత్రి అమిత్ షా



**హైదరాబాద్ పెన్ పవర్:**కేంద్ర మంత్రి అమిత్ షా కుంభమేళా సందర్భంగా త్రివేణి సంగమంలో పుణ్యస్నా నాలు ఆచరించారు. ఉత్తర ప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో జరుగుతోన్న మహా కుంభమేళాకు భక్త కోటి తరలి వస్తోంది. 45 రోజుల పాటు జరగనున్న ఈ కుంభమేళాలో ప్రముఖులు పుణ్యస్నా నాలు ఆచరిస్తున్నారు. ఈరోజు అమిత్ షా కుంభమేళాలో పాల్గొన్నారు.త్రివేణి సంగమం వద్ద పుణ్యస్నాన మాచ రించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమిత్ షాతో పాటు ఉత్తర ప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్, యోగా గురువు రాందేవ్ బాబా కూడా పుణ్యస్నానమాచరించారు. ఈ కుంభమేళా ఫిబ్రవరి 26 వరకు జరగనుంది. ఈ నెల 29న మౌని అమావాస్య కావడంతో ఆ రోజున 8 కోట్ల నుంచి 10 కోట్ల మంది భక్తులు పాల్గొంటారని అంచనా వేస్తున్నారు.

## మిర్యాలగూడలో అమృత-ప్రణయ్‌కు జరిగినట్టే.. సూర్యాపేటలో అమానుష ఘటన..



**హైదరాబాద్ పెన్ పవర్:**సూర్యాపేట జిల్లా కేంద్రంలో పరువు హత్య కలకలం రేపుతోంది. సూర్యాపేటలోని మామిళ్లగడ్డకు చెందిన వడ్లకొండ కృష్ణ అలియాస్ మాల బంటి హత్యకు గురయ్యాడు. పిల్లలమర్రి సమీపంలోని మూసీ కాలవ కట్టపై మృత దేహాన్ని గుర్తించిన స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. అయితే హత్యకు ప్రేమ వివాహమే కారణమని పోలీసులు అనుమానిస్తున్నారు. ఆరు నెలల కిందట పిల్లలమర్రి గ్రామానికి చెందిన కోట్ల భార్గవి అనే యువతిని ప్రేమ వివాహం చేసుకున్న బంటి సూర్యాపేటలో కాపురం పెట్టాడు. ప్రేమ పెళ్ళిని నిరాకరించిన భార్గవి తల్లిదండ్రులు వారినే విడదీసేందుకు తీవ్ర ప్రయత్నాలు చేశారు.

కులాంతర వివాహం చేసుకున్న బంటిపై కక్ష్య పెంచుకున్న భార్గవి సోదరుడు కోట్ల నవీన్ హత్యకు పాల్పడ్డట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. నిన్న సాయంత్రం(జనవరి 26, 2025) 5 గంటల సమయంలో మహేష్ అనే మిత్రుడి నుంచి ఫోన్ కాల్ అందుకున్న బంటి భార్యకు ఫోన్ ఇచ్చి బయటకు వెళ్ళాడు. రాత్రి ఇంటికి చేరుకోకపోవడంతో బంటి ఆచూకీపై ఆందోళనకు గురైన బాధిత కుటుంబానికి పిడుగుపాటు వార్త తెలిసింది. భార్గవి ఇంటికి సమీపమైన పిల్లలమర్రి చెరువు శివారులో మృత దేహాన్ని పడేశారు. మృతుడి మెడకు ఉరి వేసి చంపినట్లు గుర్తులు కన్పిస్తున్నాయి. దీనితో పాటు మృతుడి ఒంటిపై కమిలిన గాయాలున్నాయి. నిందితులను గుర్తించేందుకు పోలీసులు గాలిస్తున్నారు.

## హత్య కేసులో బెయిల్‌పై బయటికొచ్చి మరో ఇద్దర్ని చంపిన లారీ డ్రైవర్!



**హైదరాబాద్ పెన్ పవర్:**భార్య, కూతురు తనను వదిలి వెళ్లిపోవడానికి కారణమైందన్న కోపంతో ఓ మహిళను హత్య చేసిన లారీ డ్రైవర్... ఆ కేసులో బెయిల్‌పై బయటికొచ్చి ఆ మహిళ భర్తను, ఆమె అత్తను కూడా కత్తికి బలి చేసిన ఘటన కేరళలో సంచలనం సృష్టించింది.

పాలక్కాడ్ జిల్లాకు చెందిన 58 ఏళ్ల చెంతమార అనే వ్యక్తి లారీ డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. 2019లో తన పక్కింట్లో ఉండే సజిత అనే మహిళను చెంతమార హత్య చేశాడు. భార్య, కుమార్తె తనను వదిలి వెళ్లిపోవడానికి కారణం సజిత అని కోపం పెంచుకున్న చెంతమార... ఈ దారుణానికి పాల్పడ్డాడు. ఈ హత్య 2019లో జరిగింది.

అతడికి రెండు నెలల కిందట కోర్టు బెయిల్ మంజూరు చేసింది. తాజాగా, సజిత భర్త సుధాకరన్ (54) ను, సుధాకరన్ తల్లి లక్ష్మి (76)ని కూడా చెంతమార హత్య చేశాడు. చెంతమార బెయిల్‌పై బయటికి వచ్చినప్పుడే... అతడు మరోసారి ఏదైనా ఘాతుకానికి పాల్పడే అవకాశం ఉందని సుధాకరన్, లక్ష్మి, పలువురు స్థానికులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. వారి భయమే నిజమైంది.

మొదట సజితను చంపినప్పుడే... మరో ఇద్దరిని కూడా చంపుతానని చెంతమార చెప్పాడని, చెప్పినట్టే చేశాడని ఓ స్థానికుడు వెల్లడించాడు. ఈ ఘటనలు చూస్తుంటే అతడి మానసిక స్థితిపై సందేహాలు కలుగుతున్నాయని, ఏదేమైనా అతడిలో ప్రతీకార జ్వాలలు రగులుతున్నాయని ఈ హత్యలతో రుజువైందని ఆ స్థానికుడు పేర్కొన్నాడు. ప్రస్తుతం చెంతమార పరారీలో ఉండడంతో, పోలీసులు అతడి కోసం తీవ్రంగా గాలిస్తున్నారు.

### కొత్త ఏడాదిలో వరుస నోటిఫికేషన్లు..

## నిరుద్యోగులకు బంపర్ ఆఫర్

**హైదరాబాద్ పెన్ పవర్:**డిగ్రీ పూర్తిచేసి ప్రభుత్వ ఉద్యోగమే లక్ష్యంగా ప్రిపేర్ అవుతున్న నిరుద్యోగులకు శుభవార్త.. తెలుగు రాష్ట్రాలతో పాటు వివిధ రాష్ట్రాలు, కేంద్రం పలు ఉద్యోగ నియామక ప్రకటనలు విడుదల చేశాయి. కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ రైల్వే సుమారు వెయ్యికి పైగా ఉద్యోగాల భర్తీ చేపట్టనుంది. సెంట్రల్ బ్యాంక్, ఢిల్లీ టీచర్ రిక్రూట్‌మెంట్, ఒడిశా పోలీస్ రిక్రూట్‌మెంట్ తదితర జాబ్ నోటిఫికేషన్లు విడుదలయ్యాయి. వచ్చే నెల మొదటి వారం వరకు దరఖాస్తు గడువు ఉంది. ఇంకెందుకు ఆలస్యం నోటిఫికేషన్ నిశితంగా చదివి మీకు సరిపోయే ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకోండి.

**రైల్వేలో 1036 పోస్టులు..**

పన్నెండో తరగతి (ప్లస్ టూ) పూర్తిచేసిన అభ్యర్థులకు రైల్వే శాఖ శుభవార్త చెప్పింది. వివిధ విభాగాల్లో ఖాళీగా ఉన్న మొత్తం 1036 పోస్టులను భర్తీ చేయనున్నట్లు ప్రకటించింది. అర్హత కలిగిన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తోంది. ఈ నెల 7 నుంచే దరఖాస్తులు స్వీకరిస్తుండగా.. వచ్చే నెల 6వ తేదీతో గడువు ముగియనుంది. దరఖాస్తు చేయడానికి కనీస విద్యార్హత 12వ తరగతి.. పోస్టులనుబట్టి బ్యాచిలర్, మాస్టర్స్ డిగ్రీ, టీచర్ రిక్రూట్‌మెంట్ కోసం %దీ.జుున, ఱ.జుశ్రీ.జుున% లేదా % uజుు% ఉత్తీర్ణులై ఉండాలి. పూర్తి వివరాల కోసం అధికారిక వెబ్‌సైట్‌ను సందర్శించాలని రైల్వేశాఖ సూచించింది.

**సెంట్రల్ బ్యాంక్ లో..**

జోన్ బేస్డ్ ఆఫీసర్ పోస్టుల భర్తీ కోసం సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నోటిఫికేషన్ విడుదల చేసింది. మొత్తం 266 పోస్టులను భర్తీ చేయనున్నట్లు పేర్కొంది. ఇందులో అహ్మదాబాద్ 123, చెన్నై 58, గువహటి 43, హైదరాబాద్ లో 42 ఖాళీలు ఉన్నట్లు తెలిపింది. దరఖాస్తు ప్రక్రియ ఇప్పటికే ప్రారంభమైంది. ఫిబ్రవరి 9వ తేదీతో గడువు ముగియనుంది. ఇంటర్వ్యూ, వ్రాత పరీక్ష ఆధారంగా అభ్యర్థులను ఎంపిక చేస్తారు.

# ముస్లిం సోదరులకు పదవులు





- **లక్ష్మీదేవిపల్లి మండల అధ్యక్షులు చాంద్ పాషా,**
- **కార్యదర్శిగా షేక్ బషీర్**
- **ఉపాధ్యక్షులుగా షేక్ సమీర్**

**హైదరాబాద్ పెన్ పవర్:**తెలంగాణ రాష్ట్ర ముస్లిం హక్కుల పోరాట సమితి స్టేట్ ఆర్గనైజర్ మహమ్మద్ రియాజ్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు మహమ్మద్ ఖలీల్ ఆధ్వర్యంలో సోమవారం స్థానిక కార్యాలయంలో ముస్లిం హక్కుల పోరాట సమితిలో ముస్లిం సోదరులు చేరడం జరిగింది. వీరికి పదవులను సైతం కట్టబెట్టారు. లక్ష్మీదేవిపల్లి మండల అధ్యక్షులు చాంద్ పాషా, కార్యదర్శి షేక్ బషీర్, ఉపాధ్యక్షులు షేక్ సమీర్ లను నియమించి ముస్లిం కండువాలు కప్పి నియామక పత్రాలను అందించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ముస్లిం హక్కుల పోరాట సమితి స్టేట్ ఆర్గనైజర్ మహమ్మద్ రియాజ్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు మహమ్మద్ ఖలీల్ లు మాట్లాడుతూ ముస్లిం హక్కుల పోరాట సమితిని జిల్లా కేంద్రంలో బలోపేతం చేసేందుకు కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. ఇందులో భాగంగానే ముస్లిం సోదరుల చేరిక కార్యక్రమం చేపట్టడం జరిగిందని వివరించారు. ముస్లింల అభివృద్ధికి సీఎం రేవంత్ రెడ్డి చొరవ చూపాలని కోరారు. రాజకీయాల్లో కూడా ముస్లింలకు ప్రత్యేక స్థానం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ముస్లింలు ఆర్థికంగా ఎదిగేందుకు రుణాలు ఇవ్వాలని పేర్కొన్నారు.

తెలంగాణలోని గతంలో సీనియర్ మంత్రిగా పనిచేసిన షబ్బీర్ అలీకి ఇప్పుడున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో ఆయనకు మంత్రి పదవి ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ వికృత వైఖరి పట్ల గ్రామ గ్రామాన చర్చలు పెట్టాలి

**అనంతగిరి మండల బిఆర్ఎస్ పార్టీ సర్వసభ్య సమావేశంలో మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్**





**హైదరాబాద్ పెన్ పవర్:**బిఆర్ఎస్ తిరిగి అధికారంలోకి రావాడం ఖాయం అని కోదాడ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ మాజీ శాసన సభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు. సోమవారం అనంతగిరి మండల పరిధిలోని చనుపల్లి గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు నల్ల భూపాల్ రెడ్డి ఆధ్వర్యంలో సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటా అని అన్నారు. స్థానిక ఎన్నికలలో సత్తాచాటాలి అని పిలుపునిచ్చారు. ఎన్నికల హామీలు అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం అయింది అని తెలిపారు. సంవత్సరం కాంగ్రెస్ పాలనలో అన్ని వర్గాల ప్రజలు రోడ్ల మీదకు వచ్చి నిరసనలు తెలిపే పరిస్థితి వచ్చింది అని ఆయన అన్నారు. బడికి పోయే పిల్లల నుండి పింఛన్లు అందుకునే అవ్వా తాతల దాకా రోడ్లు ఎక్కారంటే ఆ ఘనత రేవంత్ రెడ్డిదే అని తెలిపారు. కేసీఆర్ బతుకమ్మ పండుగ వేల చీరెలు ఇచ్చిండు. కేసీఆర్ కిట్లు, న్యూట్రీషన్ కిట్లు ఇచ్చిండు, చెరువుల్లో చేపలు వేసిండు. గొర్రెలు ఇచ్చిండు కేసీఆర్ ప్రభుత్వం పోయాక అన్నీ పోయాయి అని అన్నారు. నేడు 10వేలు, రేపయితే 15వేల రైతు భరోసా అన్నరు. మహిళలకు 2500 అన్నడు. ప్రతి మహిళకు 25వేల బాకీ పడ్డడు అని తెలిపారు. బతుకమ్మ చీరెలు అన్నడు, 500 ఇస్తడు అన్నడు ఎగ్గొట్టిండు అని అన్నారు వృద్ధులకు 4వేల పింఛన్ ఇస్తా అని మాట తప్పిండుఇచ్చే రెండు వేల పింఛన్ కూడా రెండు నెలలు ఎగ్గొట్టిండు అని గుర్తు చేశారు. పింఛన్లు దగారైతులకు బోనస్ దగా, రుణమాఫీ దగా, తులం బంగారం దగా, విద్యార్థులకు జాబ్స్ దగా, మహిళలకు 2500 దగా, అన్నీ దగా ఎనుముల రేవంత్ రెడ్డి కాదు, ఎగవేతల రెడ్డి

చీఫ్ మినిస్టర్ కాదు, చీటింగ్ మ్యాన్

అన్ని పంటలకు బోనస్ అని మోసం చేసిండు అని ఆయన తెలిపారు. ఓట్ల ముందు డిసెంబర్ 9 తారీఖు రుణమాఫీ అన్నడు. పార్లమెంట్ ఎన్నికల సమయంలో ఆగస్టు 15నాటికి పూర్తి చేస్తా అన్నడు అని గుర్తు చేశారు. దేవుళ్ల మీద ఒట్లు వేసి మాట తప్పిన ఏకైక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని ఆయన అన్నారు. రుణమాఫీ డిసెంబర్ 9, 2024 వరకు చేస్తానని ఇప్పుడు అంటున్నారు, అది కూడా 3లక్షల మందికే అట ఈ రుణమాఫీ పైసలన్నా పడ్డయి అంటే బీఆర్ఎస్ పార్టీ నిలదీయడం వల్లనే అని ఆయన గుర్తు చేశారు. లక్ష కోట్ల వడ్డీ లేని రుణాలు అనేది పెద్ద మోసంనిరుద్యోగ యువత పై అరాచకం చేస్తున్నారు. ఆరు గ్యారెంటీల బాధ్యత నాది అని చెప్పిన సోనియా గాంధీ ఎక్కడున్నారు. అధికారం వచ్చాక పత్తా లేకుండా పోయారు. కాంగ్రెస్ వికృత వైఖరి పట్ల గ్రామ గ్రామాన చర్చలు పెట్టాలి. ప్రజలు, రైతులు, యువత అందరికీ అర్థమయ్యేలా వివరించాలి అని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు నల్ల భూపాల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి గులోత్ శ్రీనివాస్ నాయక్, మాజీ సొసైటీ చైర్మన్ ఉషారాణి హనుమంతరావు, పార్టీ నాయకులు మట్టపల్లి పుల్లయ్య గౌడ్, పూర్ణచందర్, అఫ్జల్, బిక్షం, మట్టపల్లి సైదులు, అన్ని గ్రామాల గ్రామ శాఖ అధ్యక్ష కార్యదర్శులు, మాజీ సర్పంచ్లు ఎంపీటీసీలు, సింగల్ విండర్ డైరెక్టర్లు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఎలక్ట్రానిక్ మీడియా ఆధ్వర్యంలో గ్రాండ్ టెస్ట్....

## బ్రోచర్ ను ఆవిష్కరించిన ప్రెస్ క్లబ్ జిల్లా అధ్యక్షులు కారింగుల అంజన్ గౌడ్...



**హైదరాబాద్ పెన్ పవర్:** కోదాడ ఎలక్ట్రానిక్ మీడియా అసోసియేషన్ ఆధ్వర్యంలో నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు ఈనెల 30 తారీఖున పట్టణంలోని బాలురు ఉన్నత పాఠశాలలో గ్రాండ్ టెస్ట్ నిర్వహిస్తున్నట్లు సూర్యాపేట జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కారింగుల అంజన గౌడ్ పేర్కొన్నారు. గ్రాండ్ టెస్ట్ కు సంబంధించి సోమవారం కోదాడ పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాలలో మీడియా సభ్యులతో కలిసి గ్రాండ్ టెస్ట్ బ్రోచర్ ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... మీడియా అసోసియేషన్ ఆధ్వర్యంలో మంచి కార్యక్రమం నిర్వహిస్తున్నందుకు అభినందించారు. విద్యార్థులలో ప్రతిభను వెలికి తీసేందుకు ఈ గ్రాండ్ టెస్ట్ ద్రోహదపడుతుందని విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కోదాడ ,అనంతగిరి, మునగాల, నడిగూడెం, మోతే, ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులకు ఈ విషయం తెలియజేసి విద్యార్థులను గ్రాండ్ టెస్ట్ కు హాజరయ్యేలా చూడాలని కోరారు.ఈ గ్రాండ్ టెస్టులో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మొదటి బహుమతి 5016, రెండవ బహుమతి 3,016,మూడవ బహుమతి 2016 అందజేయనున్నట్లుగా తెలిపారు. సంప్రదించిన నెంబర్ల,9701415412 ఈ కార్యక్రమంలో.. సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి, హరికిషన్, ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు పడిశాల రఘు, పూర్ణచంద్రరావు, లక్ష్మణ్, వెంకటనారాయణ, గోపాలకృష్ణ, నరేష్, సత్య రాజు, పవన్, నజీర్, రహీం, వీరబాబు, సైదులు, రమేష్, మణికంఠ తదితరులు పాల్గొన్నారు

# భూమి సాగును అడ్డుకుంటున్న వ్యక్తులకు నోటీసులు

బైండొవర్ చేసేందుకు చర్యలు

గుట్రాజ్ పల్లె రైతు గంగయ్యకు తహసీల్దార్ హామీ

జిల్లా ఎస్పీ ఆదేశాలతో బాధితుడికి రెవెన్యూ అధికారుల బాసట




**హైదరాబాద్ పెన్ పవర్:** దళిత రైతు గత కొన్నేళ్లుగా సాగు చేసుకుంటున్న వ్యవసాయ భూమిని కొందరు వ్యక్తులు అడ్డుకుంటూన్నారని బాధితుడు జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ కు పిర్యాదు చేయడంతో రెవెన్యూ అధికారులు ఆయనకు బాసటగా నిలిచిన సంఘటన సోమవారం చోటుచేసుకుంది.నా భూమిలో

నాటువేయకుండా చేస్తున్నారని నేను మొఖాపైకి వెళ్లేలా చూడాలని జగిత్యాల రూరల్ మండలం గుట్రాజ్ పల్లె గ్రామానికి చెందిన దళిత రైతు కల్లేపల్లి గంగయ్య జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ను సోమవారం వేడుకున్నారు.

స్పందించిన ఎస్పీ జగిత్యాల రూరల్ తహసీల్దార్ కు ఫోన్ చేసి గంగయ్య సమస్యను పరిష్కరించాలని అదేశించారని గంగయ్య విలేకరులకు తెలిపారు.సోమవారం ప్రజావాణిలో సమస్యకు పరిష్కారం చూపాలని కోరుతూ గంగయ్య అదనపు కలెక్టర్ బి ఎస్ లత కు వినతిపత్రం ఇవ్వగా జిల్లా ఎస్పీని కలవాలని ఆమె సూచించడంతో ఎస్పీని కలిసి విన్నవించగా తహసీల్దార్ కు ఫోన్ చేయడంతో గంగయ్య రూరల్ తహసీల్దార్ ను కలిసి జరిగిన సంఘటన వివరించగా అడ్డుకుంటున్న వ్యక్తులకు 3 రోజుల్లో నోటీసులు ఇస్తామని చెప్పారని గంగయ్య వివరించారు.

కల్లేపల్లి గంగయ్య తెలిపిన వివరాల ప్రకారం... గుట్రాజ్ పల్లి గ్రామంలో 439/12 సర్వేనంబర్ లో 19 గుంటల పట్టభూమి ఉండగా దానికి అనుకుని ఉన్న కొంత భూమిని తహసీల్దార్ సూచించిన మ్యాప్ ప్రకారం చదును చేసుకుని గత కొన్నేళ్లుగా సాగుచేసుకుంటునీటే మా గ్రామానికి చెందిన కొందరు వ్యక్తులు కల్లేపల్లి లచ్చయ్య, గంగాధర్, గంగవ్వ, గౌరవ్వలు అడ్డు వస్తున్నారని వారికి మా గ్రామానికి చెందిన మాజీ ప్రజాప్రతినిది సహకరిస్తు ఇబ్బందులకు గురి చేస్తుండడంతో నేను పొలం నాటువేసుకోలేదని తెలిపారు.

అడ్డుకుంటున్న విషయమై జగిత్యాల రూరల్ పోలీసు స్టేషన్లో పిర్యాదు చేసిన ఆ నాయకుడి ప్రోధ్భలంతో ఎవరిని దున్నకుండా చేస్తున్నాడని పోలీసులకు పిర్యాదు చేస్తే వారిపై కేసులు నమోదు చేసినప్పటికీ నన్ను ఇబ్బందులకు గురిచేస్తున్నారని పేర్కొన్నారు.అట్టి భూమిపై ఆధారపడి మా కుటుంబం జీవనం సాగిస్తున్నామని, భూమిని సాగుచేసుకునేలా చూడాలని జిల్లా ఎస్పీ సూచనల మేరకు గంగయ్య జగిత్యాల రూరల్ తహసీల్దార్ ను సోమవారం కలిసి సమస్య విన్నవించగా అట్టి వ్యక్తులకు నోటీసులు పంపించి బైండొవర్ చేసేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని గంగయ్య తెలిపారు.

# అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తా:చంద్రారెడ్డి



**హైదరాబాద్ పెన్ పవర్:** గెలిపిస్తే అహర్నిశలు కృషి చేసి మరింత అభివృద్ధి చేస్తానని కూకట్పల్లి డివిజన్ పాపిరెడ్డి నగర్ మాజీ అధ్యక్షులు ఊట్ల చంద్రారెడ్డి పేర్కొన్నారు. పాపిరెడ్డి నగర్ బస్సు వెల్ఫేర్ అసోసియేషన్ ఎన్నికలు ఫిబ్రవరి 7న జరగనున్నట్లు మాజీ అధ్యక్షుడు ఊట్ల చంద్రారెడ్డి సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. బస్తీ వాసుల సమస్యల పరిష్కారం, అభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమించే తనను మరోమారు ఎన్నుకోవాలని చంద్రారెడ్డి తెలిపారు. పాపిరెడ్డి నగర్ కు చెందిన ఇంటి యజమానులు అందరూ ఈనెల 7న జరిగే పోలింగ్లో తప్పక పాల్గొనాలన్నారు . తనపై నమ్మకంతో నాలుగు పర్యాయాలు అధ్యక్షుడిగా గెలిపించిన బస్తి వాసులకు ఈ సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. బస్తీని మరింత అభివృద్ధి పరిచేందుకు నూతన ప్రణాళిక ద్వారా ఐదోసారి అధ్యక్షుడిగా పోటీ చేస్తున్న తనను బస్తి శ్రేణులు మరో మారు ఆదరించాలని విజ్ఞప్తి చేశారు.

# నూతన డి ఎం ఈ డాక్టర్ నరేంద్ర కుమార్ కు శుభాకాంక్షలవెల్లువ



**హైదరాబాద్ పెన్ పవర్:**తెలంగాణ డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ నూతన డి ఎం ఈ డాక్టర్ నరేంద్ర కుమార్ ను కలిసి శుభాకాంక్షలు తెలిపిన తెలంగాణ ఎన్ ఎం ఓ జనరల్ సెక్రెటరీ డాక్టర్ సురేంద్ర బాబు.హైదరాబాద్ లోని కోఠి ఉస్మానియా మెడికల్ కళాశాలలో ఆయనను కలిసిజ్ఞాపిక అందించి, పలువురుశుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా డీ ఎం ఈ డాక్టర్ నరేంద్ర కుమార్ మాట్లాడుతూ... రాష్ట్రంలో ప్రజలకు సంతృప్తికరమైన వైద్య సేవలను అందించేందుకు కృషి చేస్తామన్నారు. రాష్ట్రంలోని మెడికల్ కాలేజీలు, ప్రభుత్వ దవాఖానాలను బలోపేతానికి కృషి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం తనపై నమ్మకంతో తొలి రెగ్యులర్ డి ఎం ఈ గా నియమించడం పట్ల ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. వైద్య విద్యార్థుల్లోఆత్మస్థైర్యం పెంచడంతో పాటు వైద్య బోధన సిబ్బంది సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు.అనంతరం డాక్టర్ సురేంద్రబాబు మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన 10 సంవత్సరాల తర్వాత మొదటిసారిగా డాక్టర్ నరేంద్ర కుమార్ ను రెగ్యులర్ డిఎంఈ గా నియమింపబడడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.ఇప్పుడివరకు ఇన్చార్జి డిఎంఈ లు మాత్రమేఉన్నారన్నారు.తెలంగాణ ఏర్పడినప్పుడు కేవలం 5 ప్రభుత్వ కళాశాలలు, టీచింగ్ హాస్పిటల్స్ఉండేవని...ప్రస్తుతం 34 ప్రభుత్వ కళాశాలు,టీచింగ్ హాస్పిటల్ లు వున్నాయన్నారు.

అంతే కాకుండా రెగ్యులర్ డిఎంఈ లేకపోవడం వలన చాలా ఇబ్బందులు ఎదుర్కొన్నమన్నారు.రెగ్యులర్ డిఎం ఈ రావడంశుభపరిణామం అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి కి, వైద్య ఆరోగ్యం మంత్రి దామోదర్ రాజనర్సింహ కు తెలంగాణ నేషనల్ మెడికల్ ఆర్గనైజేషన్ తరపున కృతజ్ఞతలు తెలియజేశారు.

## తొలి విడతలో మండలానికి ఓ గ్రామంలో రైతు భరోసా

**హైదరాబాద్ పెన్ పవర్:** రైతు భరోసా నగదు జమ కొనసాగుతోందని, తొలి విడతలో మండలానికి ఒక గ్రామంలో రైతు భరోసా సొమ్మును విడుదల చేస్తున్నట్లు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చెప్పారు. ఆయన రైతు భరోసా నిధుల విడుదలపై మాట్లాడారు. అర్హులందరికీ రైతు భరోసా ఇస్తామని హామీ ఇచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా 4,41,911 మంది రైతుల ఖాతాల్లో రైతు భరోసా డబ్బులు జమ చేసినట్లు చెప్పారు. మొత్తం 577 మండలాల్లోని 9,48,333 ఎకరాలకు రైతు భరోసా డబ్బులు వేశామని, ఈ మొత్తం రూ.530 కోట్లు అని వెల్లడించారు. రైతు భరోసా సొమ్మును బ్యాంకులో నుంచి తీసుకోవచ్చని చెప్పారు.

## 4 వారాల్లో ప్రాబ్లమ్ సాల్వ్ కావాలి.. లేదంటే నేనే రంగంలోకి దిగుతా

- మొదటి పేజి తరువాయి

ఫిర్యాదులు అందాయి. అమీన్‌పూర్ మండలం ఐలాపూర్ గ్రామం సర్వే నంబరు 119 నుంచి 220 వరకూ ఉన్న 408 ఎకరాల్లో అక్రమ అమ్మకాలు జరుగుతున్నాయని ఫిర్యాదు వచ్చింది. అలాగే.. అబ్దుల్లాపూర్ మండలం కుంట్లూర్ చెరువులో 2 ఎకరాల స్థలాన్ని కబ్జాచేశారని.. వెంటనే ఆ భూమిని కాపాడాలంటూ స్థానికులు హైడ్రాకు కంప్లైంట్ చేశారు. నిజాంపేట మున్సిపాలిటీలో 2900 గజాల పార్కును స్థానికులు కబ్జా చేస్తున్నారని కేవీఆర్ రెయిన్‌బో కాలనీ ప్రతినిధులు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వచ్చిన కంప్లైంట్లను పరిశీలించి.. సంబంధిత అధికారులకు ఆయా ఫిర్యాదులను కేటాయించి విచారణ చేపట్టాలని కమిషనర్ రంగనాథ్ ఆదేశించారు. 4 వారాల్లో ఫిర్యాదు పరిష్కారం కాకుంటే.. తానే స్వయంగా వచ్చి విచారిస్తానని ఫిర్యాదుదారులకు చెప్పారు కమిషనర్.

## బ్యాలెన్స్ చెక్ చేసుకోండి.. మీ అకౌంట్లో రైతుభరోసా డబ్బులు పడ్డయ్




హైదరాబాద్ పెన్ పవర్: తెలంగాణ వ్యాప్తంగా రైతు భరోసా సాయం కింద రైతుల అకౌంట్లో డబ్బులు జమ అవుతున్నాయి. సీఎం రేవంత్ రెడ్డి చెప్పినట్లుగా జనవరి 26న(అర్ధరాత్రి) నుంచే రైతుల అకౌంట్లో ఎకరాకు రూ. 6 వేల చొప్పున జమవుతున్నాయి. రైతు భరోసా డబ్బులు పడటంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. సీఎం రేవంత్ ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలుపుతున్నారు రైతులు. కాంగ్రెస్ ప్రభుత్వం మాట నిలబెట్టుకుందంటున్నారు. డబ్బులు పడ్డ అకౌంట్ స్క్రీన్ షాట్స్ సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తూ ఆనందం వ్యక్తం చేస్తున్నారు పలువురు రైతులు.

జగిత్యాల జిల్లా మల్లాపూర్ మండలం కొత్తధామరాజుపల్లికి చెందిన మామిడి రాజశేఖర్ ఖాతాలో రైతు భరోసా జమైనట్లు ఆ రైతు తనకు డబ్బులు పడినట్లు వచ్చిన ఎస్ఎంఎస్ స్క్రీన్ షాట్ ను మీడియాతో పంచుకున్నాడు. నాలుగు ఎకరాల 21 గుంటలకు 27,450 నగదు జమైనట్లు తెలిపాడు. ఈ డబ్బులు ఎరువులకు , వ్యవసాయ పనులకు వాడుకుంటానని ఆనందం వ్యక్తం చేశాడు. రైతు భరోసా డబ్బులు జమ చేసినందుకు రేవంత్ ప్రభుత్వానికి రైతు మామిడి రాజశేఖర్ ధన్యవాదాలు తెలిపాడు.

జనవరి 26న నాలుగు స్కీంలలో భాగంగా సీఎం రేవంత్ రెడ్డి రైతు భరోసా పథకాన్ని ప్రారంభించిన సంగతి తెలిసిందే. ఈ స్కీం కింద వ్యవసాయ యోగ్యమైన ప్రతి ఎకరాకు ఏడాదికి రూ. 12వేలు ఇస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. మొదటి విడత కింద ప్రభుత్వం ఎకరాకు రూ.6 వేలు జమ చేస్తుంది.

# రియాల్టీ వ్యాపారిని కొట్టిన కేసు.. హైకోర్టును ఆశ్రయించిన ఈటల రాజేందర్

- పోచారం పీఎస్ పరిధిలో రియాల్టీ వ్యాపారిని కొట్టిన ఈటల
- కేసు నమోదు చేసిన పోచారం పోలీసులు
- కేసును కొట్టివేయాలంటూ హైకోర్టులో ఈటల పిటిషన్



**హైదరాబాద్ పెన్ పవర్:** మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా పోచారం పోలీస్ స్టేషన్‌లో తనపై నమోదైన కేసును కొట్టివేయాలని కోరుతూ బీజేపీ నేత, మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈటల రాజేందర్ ఇటీవల పోచారం పోలీస్ స్టేషన్ పరిధిలో ఓ రియల్ ఎస్టేట్ వ్యాపారిపై చేయి చేసుకున్న విషయం తెలిసిందే. ఏకశిలానగర్‌లో సామాన్యుల భూమిని కబ్జా చేసే ప్రయత్నాలు జరుగుతున్నాయని, పైగా రియల్ ఎస్టేట్ వ్యాపారులు గూండాలను, కుక్కలను పెట్టి ఏకశిలానగర్ వాసులను బెదిరిస్తున్నారని, ఈ క్రమంలో వారి వద్దకు వెళ్లిన సమయంలో వారి తీరు పట్ల ఆగ్రహంతో చేయి చేసుకున్నట్లు ఈటల ఇదివరకే తెలిపారు. అయితే రియాల్టీ వ్యాపారిపై దాడి నేపథ్యంలో పోచారం పోలీసులు కేసు నమోదు చేశారు. వాచ్‌మన్ ఫిర్యాదు చేయడంతో పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ క్రమంలో ఈటల రాజేందర్ హైకోర్టును ఆశ్రయించారు.

# యువగళానికి రెండేళ్లు.. టీడీపీ కేంద్ర కార్యాలయంలో వేడుకలు




**హైదరాబాద్ పెన్ పవర్:** నాడు నారా లోకేశ్ యువగళం పాదయాత్ర ప్రారంభించి నేటికి సరిగ్గా రెండు సంవత్సరాలు పూర్తి అయ్యాయి. ఈ సందర్భంగా టీడీపీ కేంద్ర కార్యాలయంలో నాయకులు కేక్ కట్ చేశారు. టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి నాదెండ్ల బ్రహ్మం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది.

ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ... సరిగ్గా రెండేళ్ల క్రితం యువగళం తొలి అడుగు పడిందని తెలిపారు. ఆటంకాలు ఎదురైనా, అనేక ఇబ్బందులు సృష్టించినా అడ్డుకోవాలని కుట్రలు పన్నినా... జనమే బలమై, బలగమై యువనేత నారా లోకేశ్ యువగళం పాదయాత్రను జైత్రయాత్రగా నడిపించారని నేతలు ప్రశంసించారు. చిత్తూరు జిల్లా కుప్పం నియోజకవర్గం కుప్పంలోని శ్రీవరదరాజస్వామి దేవస్థానం నుంచి యువగళం పాదయాత్ర ప్రారంభమైంది. విశాఖపట్నంలోని అగనంపూడిలో పాదయాత్రను పూర్తి చేశారు. 3,132 కిలోమీటర్లు, 226 రోజులు ఈ పాదయాత్ర సాగింది. యువగళం పాదయాత్రను జరిగే క్రమంలో అప్పటి ప్రభుత్వం టీడీపీ నాయకులపై అనేక కేసులు పెట్టినా, రాళ్లు విసిరినా, దాడులు చేసినా అదరక, బెదరక యువగళం పాదయాత్రను ముందుకు తీసుకెళ్లారు. చివరకు కూటమి ఘన విజయంలో లోకేశ్ కీలకపాత్ర వహించారు.

నారా లోకేశ్ నేతృత్వంలో రాష్ట్రం మరింత అభివృద్ధి చెందుతుందని నేతలు ఆశాభావం వ్యక్తం చేశారు. లోకేశ్ ఆలోచనలకు యువత పెద్ద ఎత్తున ఆకర్షితులౌతున్నారని, పాదయాత్ర సమయంలో ప్రజలు విన్నవించుకున్న సమస్యలను పరిష్కరించేందుకు ఆయన నిరంతరం కృషి చేస్తున్నారని కొనియాడారు. యువత భవిష్యత్తుకు, రాష్ట్ర అభివృద్ధికి ఆయన అన్ని విధాలా పాటుపడుతున్నారని తెలిపారు.

తండ్రికి తగ్గ తనయుడిలా సీఎం చంద్రబాబు మాదిరే మంత్రి నారా లోకేశ్ ప్రతిక్షణం పేద, బడుగు, బలహీన వర్గాల అభివృద్ధే లక్ష్యంగా అడుగులు వేస్తున్నారని వారు వివరించారు. విద్యా వ్యవస్థలో సమూల మార్పులు చేపట్టి విద్యార్థులను ఉన్నత మార్గంలో నడిపించేందుకు ప్రయత్నిస్తున్నారని... రాష్ట్రాన్ని ఐటీ హబ్‌గా మార్చేందుకు ఏఐ టెక్నాలజీకి దేశంలో ఏపీని కేంద్రంగా మార్చడానికి ఆయన చేస్తున్న కృషి హర్షణీయమని టీడీపీ నేతలు కొనియాడారు.

ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీలు అశోక్ బాబు, రాంగోపాల్ రెడ్డి, ఫైబర్ కార్పొరేషన్ ఛైర్మన్ జీవీ రెడ్డి, గౌడ కార్పొరేషన్ ఛైర్మన్ గురుమూర్తి, ఆర్యవైశ్య కార్పొరేషన్ ఛైర్మన్ డూండి రాకేశ్, యువగళం టీం సభ్యులు కాసరనేని జశ్వంత్, నారాయణస్వామి, రామారావు, రమణారెడ్డి, అనిల్, బ్రాహ్మణ సాధికార సమితి కన్వీనర్ బుచ్చి రాంప్రసాద్, పాతర్ల రమేశ్, పరుచూరి కృష్ణ, ఆహ్వాన కమిటీ ఛైర్మన్ హాజీ హసన్ బాషా, టీడీపీ సీనియర్ నాయకుడు ఏవీ రమణ, మీడియా కో ఆర్డినేటర్ దారపనేని నరేంద్ర బాబు తదితర నేతలు పాల్గొన్నారు.